రాజీ తనవి తాను నమ్మలేనట్టు చూసింది!

గభాల్న కుర్చీలోనుంచి లేచింది!

కళ్లు భయంతో పెద్దవైనాయి!

"నో! నో! నో!" బిగ్గరగా అరిచింది.

రాజీకి ఎదురుగా కూర్చునివున్న డాక్టరు ఎవరోకాదు! స్వయానా పినతల్లి కొడుకు ప్రభాకర్!

రాజీ కుర్చీలోనుంచి లేవటంతో, అతను కూడా కూర్చున్నవాడల్లా గబుక్కున లేచాడు.

"రాజీ!" రెండంగల్లో వచ్చి రాజేశ్వరి చేతిని పట్టుకున్నాడు.

"నేను నమ్మను! నేను నమ్మను! అబద్ధం! అబద్ధం!" ఇంకా గట్టిగా అరుస్తూనే గుమ్మంవైపు పరుగెత్తింది.

రాజీని అతను జబ్బ పట్టుకుని లాక్కు వచ్చి బలవంతంగా, మళ్ళీ కుర్చీలో కూలవేసాడు.

"రాజీ! నువ్వు చదువుకున్నదానివి! సైన్స్ అంటే ఏమిటో తెలిసినదానివి! విషయం తెలిస్తే నువ్వు జాగ్రత్తగా ఉంటావని చెబితే ఇలా చేస్తావేం?" అతను అక్కడున్న ఎక్స్‌రేలు, బ్లడ్ రిపోర్ట్‌లు, అన్నీ మరోసారి చూసాడు "ఈ రిపోర్ట్‌లు మామూలు డాక్టర్లవికావు! ఎక్స్‌పర్ట్‌లవి! పొరపాటుకాదు! ఈరోజో, రేపో, నీకు [illegible]రయే నిజం!"

రాజేశ్వరి పురిటిషపడిన ఖైదీలా బేలగా, నిస్సహాయంగా చూసింది!

"అన్నయ్యా!—" ఆపైన మాట పైకి పెగల లేదు! ముఖం చేతుల్లోకి దించుకుని ఏడవసాగింది!

ఆ ఏడుపు హృదయ విదారకంగావుంది!

ఎదుటి వారి గుండెల్ని కరిగించేట్టుగా వుంది!

ప్రభాకర్ చేతిలో రిపోర్టులు టేబిల్‌మీద పడేసి, రాజేశ్వరి తలమీద చెయి ఆనించాడు! అతని గొంతులో కూడా దుఃఖం గూడు కట్టుకోసాగింది. "ఈ దురదృష్టకరమైన వార్త నీకు ఎలా [illegible]పించటమా అని నేను నాలుగురోజులనుంచి ఎంత మధన పడ్డానో తెలుసా! చివరకి చెప్పటానికే నిశ్చయించుకున్నాను! ఎందుకంటే—నువ్వు కాలేజిలో యాక్టివ్ వర్కర్‌వి! నీకు ఒక్క క్షణం తీరదు! కనీసం యీ కొద్దిరోజులైనా, నువ్వు నీ పనులు మానుకుని, అతనికి ద[illegible]రగా వుంటావని! రాజీ! కాలేజికి యీరోజే శలవు పెట్టెయ్యి."

"భగవంతుడా!" రాజీ ఆర్తనాదం చేసినట్టుగా అంది.

"రాజీ! ఈ జీవితం కేవలం ఒక నాటకం. ఏ నాటకంలోనైనా ప్రతి పాత్ర పోషణకు ఒక కాలపరిమితి వుంటుంది! మనం కూడా అంతే! ఈ ఫిలాసఫీ నీకు నేను గుర్తుచేయ నవసరం లేదనుకుంటాను."

"అన్నయ్యా!" బావురుమంది.

"లే! ధైర్యం తెచ్చుకో! మన చేతుల్లో ఏదీలేదు అని తెలుసుకో! వారికీ, వీరికీ సాయంచేసే నెపంతో, అక్కడా, ఇక్కడా ఎక్కువసేపు తిరగకు. సాధ్యమైనంతవరకూ యింట్లోనే గడుపు. బాధపడకు! నువ్వు బాధపడితే, అతనికి అనుమానంవస్తుంది! రాజీ! ఈ విషయం మాత్రం అతనికి తెలియనీయకు!"




రాజేశ్వరి తల వూపింది.

"పద! నేనువచ్చి నిన్ను యింటిదగ్గర దించి వస్తాను."

"వద్దులే అన్నయ్యా. నేను వెళ్తాను."

"ఎలాగైనా నేను అనిల్‌కి ఇంజక్షన్ యివ్వాలిగా!" ప్రభాకర్ కారు తాళాలు తీసుకుని వచ్చాడు.

రాజేశ్వరి అతనివెంట నడుస్తుంటే, కాళ్లు తేలిపోతున్నట్లుగా, భూమి ఒకపక్కకి ఒరిగిపోతున్నట్లుగా, ఆకాశం క్రిందకి వంగుతున్నట్లుగా అనిపించసాగింది.

ప్రభాకర్ కారు డ్రైవ్ చేస్తున్నాడు.

రాజేశ్వరి పిండిబొమ్మలా కూర్చునివుంది!

వీధినపోయే జనం అంతా, ప్రాణాలతో వున్న మనుష్యులుగా కాకుండా, తోలుబొమ్మల్లా కన్పిస్తున్నారు! ఆ తోలుబొమ్మలు ఎవరో కీ యిచ్చినట్టుగా, కాళ్ళు, చేతులూ కదుపుతున్నాయి! తలలు వూగిస్తున్నాయి!

"మీ పెళ్ళి అయి ఎన్నాళ్ళయింది రాజీ?" ప్రభాకర్ అడిగాడు.

"ఆరు సంవత్సరాలు."

అతను నిట్టూర్చాడు!

రాజేశ్వరికి తన పెళ్ళిరోజు గుర్తుకు వస్తోంది!

అసలు తనకి పెళ్ళి అవటమే కాస్త ఆలస్యంగా అయింది!

తనసాటి వారంతా పిల్లల తల్లులు అయిం తర్వాత కూడా తను యింకా పిహెచ్. డి అంటూ, యూనివర్సిటీ చుట్టూ తిరుగుతూనే వుంది!

ఆరు సంవత్సరాలు! ఎంత త్వరగా గడిచిపోయినాయి!

అంతకంటే వేగంగా, భవిష్యత్తు కూడా ముగిసిపోతోంది!

"వాళ్ళ చెల్లెళ్ళకి, అన్నదమ్ములకి వుత్తరాలు వ్రాయి! ఒకసారి వచ్చి చూసుకుని వెళ్తారు."



"అలాగే!"

కారు యింటివైపు వమీపించింది!

కారు ఆగింది!

దిగబోతున్న రాజీని ప్రభాకర్ చెయిపట్టి లాగినట్టుగా ఆపాడు.

"రాజీ!"

ఏమిటన్నట్టు చూపింది.

"నువ్వు చాలా జాగ్రత్తగా వుండాలి! అతనికి ఏమాత్రం ఈ విషయం తెలియ కూడదు! నీబాధ నువ్వేపడాలి! అతనిముందు బైట పడనీయద్దు! అతనికి యిది తెలిస్తే కనీసం రెండునెలలు అయినా బ్రతికేవాడు, రెండురోజులు కూడా బ్రతకడు!

ఆందోళనా, వత్తిడి, ఆ గుండెకి మృత్యువు కోరల్లాటివి అని గుర్తుంచుకో!"

రాజేశ్వరి కళ్ళనిండా నీళ్ళు వుబికినాయి!

అలాగే నన్నట్టు తలవూపింది.

"ప్రామిస్సేనా?"

నిశ్శబ్దంగా చేయిచాచి అన్నగారి చేతిలో వుంచింది.

"గుడ్! అలా ధైర్యంగా వుండాలి!"

రాజేశ్వరి కళ్ళు నీళ్ళతో నిండివున్నాయి! కానీ పెదవులమీదకి చిరునవ్వు వచ్చింది! అదెంతో వుత్సాహంగా వుంది!

"వెరీగుడ్!" అన్నాడు ప్రభాకర్.

ఇద్దరూ లోపలికి వచ్చారు!

అనిల్ వరండాలో పడక్కుర్చీలో పడుకుని వున్నాడు!

అతని చేతులు ప్రక్కకు వేళ్ళాడుతున్నాయి! ముఖానికి పేపరువుంది! చదువుతూ, చదువుతూ నిద్రబోయినట్టున్నాడు!

అతను ఎలాటి కదలికలేకుండా, చాలా నిశ్చలనంగా వున్నాడు.

"అనిల్." ప్రభాకర్ పిలిచాడు.

అతను కదలలేదు! పలకలేదు!

రాజేశ్వరి కళ్ళు భయోత్పాతంతో, పెద్దవి అయినాయి!

దగ్గరకి పరుగెత్తింది.

"అనిల్." అతన్ని భుజాలుపట్టి గట్టిగా కుదిపేసింది.

"అనిల్!" గావుకేక పెట్టినట్లుగా పిలిచింది!

అతను కదిలాడు! కళ్ళు తెరిచిచూసాడు!

అతని కళ్ళు నిద్రమత్తుగా వున్నాయి.

"ఎప్పుడు వచ్చావు రాజీ! నేనిప్పటి వరకూ పేపరు చదువుతూనే వున్నాను. నిద్ర పట్టేసింది!" అతని గొంతు నీరసంగావుంది.

రాజేశ్వరి అమ్మయ్య అనుకుంది!

కొట్టుకునే గుండెలమీద చేయివేసుకుని రాసుకుంది!

తన ఆందోళన అతను పసిగట్టకుండా, మోకాలి మీద వంగి, క్రిందపడిన పేపరు తీసుకుని యిచ్చింది. స్టూలుమీద వుంచిన కళ్ళజోడు, అతని చేతికి అందించింది.

"ఈపూట నీకు ఎలావుంది?" ప్రభాకర్ కూర్చుంటూ అడిగాడు.

"మామూలే! ఏమిటో నీరసం! ఏమిటో అలసట! ఏమిటో నిద్ర!

నా జబ్బేమిటో నాకే అర్థంగావటంలేదు. అసలు, ఇంట్లో వూరికే కూర్చుంటే లేని సుస్తీ వచ్చినట్టుంది! నేను ఆఫీసులో జాయినవుతాను!"

"నో! నో! నువ్వు యింకో నెల బాగా రెస్ట్ తీసుకోవాలి!"

"అసలు నా జబ్బేమిటి?"

"ఏమీలేదు! రక్తంలేదు! అలసట పనికిరాదు. ఇదేమీ పెద్ద జబ్బేంకాదు! ఒక నెల విశ్రాంతి తీసుకుంటే తగ్గిపోతుంది."

"ఆ రిపోర్ట్సు ఎక్కడ?"

"డాక్టరుగారి దగ్గర వున్నాయి. ఆయన వూరు వెళ్ళాడు."

"ఎప్పుడు వస్తాడు?"

"రాగానే నేను చెబుతానుగా!"

"నాన్సెన్స్! నేనే వెళ్ళి అసలు నా సుస్తీ ఏమిటో తెల్సుకుంటాను!"

"అనిల్! అన్నయ్య మాటమీద నీకు నమ్మకంలేదా?"

"ఉంది! కానీ అనవసరంగా కాస్తని గంపంత చేస్తున్నాడేమోనని నా భయం!"

"ఓ. కె. మీకు రిపోర్ట్స్ చూపిస్తాను. సరేనా!"

"అన్నయ్యా—" రాజీ ఆందోళనగా చూసింది.

చెయి ఎత్తి నువ్వు ఆగమన్నట్టు చూసాడు.

"నేనే ఆయన క్లినిక్‌కి వెళ్ళి నర్సుని అడిగితెస్తాను. రాజీ! అనిల్‌కి ఇంజక్షన్ యివ్వాలి. వేడినీళ్ళుపెట్టు" బాగ్ తెరుస్తూ అన్నాడు.

రాజేశ్వరి లోపలకి వెళ్ళి స్టవ్ వెలిగించి నీళ్ల పెట్టింది.

ప్రభాకర్ సిరెంజ్ తీసుకుని లోపలకి వచ్చాడు.

"అన్నయ్యా! ఆయనకి రిపోర్ట్స్ చూపిస్తానంటావేమిటి?"

"చూపిస్తాను! కానీ అతనివికాదు. వేరేవి తెస్తాను. లేకపోతే తనే స్వయంగా ఆ డాక్టర్‌ని అడిగితే, కష్టం."

"ఆయన్నే చెప్పవద్దంటే—"

"ఆయనో మతిమరుపు డాక్టర్. మనం చెప్పినవి గుర్తుండవు."

అనిల్‌కి ప్రభాకర్ యింజక్షన్ ఇచ్చాడు. రాజీ టీ చేసి తెచ్చియిచ్చింది.

"నీకో శుభవార్త చెబుతున్నాను" అన్నాడు ప్రభాకర్.

"ఏమిటది?" అన్నాడు అనిల్.

"రాజీనికూడా యీ నెలంతా శలవు పెట్టమంటున్నాను. హాయిగా యిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ కూర్చోండి! నీకు కాలక్షేపంగా కూడా వుంటుంది!"

"ఇద్దరం శలవు పెడితే జీతం."

"మనకి బాంక్‌లో వున్నది చాల్లెండి!"

"అది రిటైర్ అయ్యేవరకూ ముట్టుకోనని నువ్వేగా అన్నావు."

"ఇప్పుడే రిటైర్ అయిపోయానని అనుకుంటున్నాను."

"చూసావా ప్రభాకర్" ఆడవాళ్ళు మాటలు ఎటయినా తిప్పగలరు." అన్నాడు అనిల్ నవ్వుతూ.

"అంతే! మనం అడ్డు చెప్పామనుకో! మూతి విరింపులు!" ప్రభాకర్ నవ్వాడు.

అన్నట్టుగానే రాజీ శెలవు పెట్టేసింది.

అహర్నిశలూ ఇంట్లోనే వుంటోంది!

స్నేహితులతో రాకపోకలు తగ్గించేసింది! సినిమాలు మానేసింది! కనీసం కూరలకి కూడా తను బజారుకి వెళ్ళటంలేదు! వంట చేస్తుంది!

భర్తకి భోజనం స్వయంగా తనే వడ్డిస్తుంది!

అతనికి అసలు ఆకలే వుండటంలేదు! అయినా రాజీకోసం ఎంతో ఆకలివున్నట్టుగా తినాలని ప్రయత్నించి విఫలుడు అవుతాడు. భర్త భోజనం చేస్తుంటే, రాజీ బుగ్గన చెయి పెట్టుకుని అలాగే కూర్చుండి పోతుంది!

ఇతను యిక వుండడా.

ఆ శరీరంలో చలనం వుండదా.

దాన్ని మోసుకువెళ్ళి శ్మశానంలో.

రాజీ కళ్ళముందు ఎర్రటి మంటలు నాలికలు చాస్తూ, భగభగ లాడుతూ పైకిలేస్తున్నాయి! వాటిమధ్య అనిల్ శరీరం ఆహుతి అయిపోతోంది!

రాజీ విశ్చేష్టురాలిలా, తదేకంగా శూన్యంలోకి చూస్తూకూర్చుంది!


## రంగురంగుల దీపావళికి కొత్తకొత్త వెలుగులు

### డి. కామేశ్వరి రచనలు

| | |
|---|---|
| తీరంచేరిన నావ | 6-00 |
| కోరికలే గుర్రాలైతే | 6-00 |
| శిక్ష | 4-50 |
| కొత్తనీరు | 7-50 |
| విధివంచితులు | 7-50 |
| ఇది జీవితం | 6-00 |
| అరుణ | 9-00 |
| తిరిగి దొరికిన జీవితం | 6-00 |
| తల్లిమనసు | 5-00 |
| కన్నీటికి విలువెంత | 6-00 |
| వివాహబంధాలు | 6-00 |
| పరాజితులు | 7-50 |
| చీకటి తొలగిన రాత్రి | 6-00 |

### తమిరిశ జానకి రచనలు

| | |
|---|---|
| జీవిత చక్రం | 6-00 |
| అందానికి సమాధి | 6-00 |
| వీడిన మబ్బులు | 6-00 |
| మూగమనసులు | 6-00 |

### తోటకూర ఆశాలత రచనలు

| | |
|---|---|
| పచ్చనికలశంలో వెచ్చనికన్నీళ్ళు | 6-00 |
| నీడల చాటున నిజం | 5-00 |

| | |
|---|---|
| ఈసంఘం చెక్కిన శిల్పాలు | 6-00 |
| స్పందన | 6-00 |
| ఆరనిపారాణి | 6-00 |
| అనూరాధ - నెప్పల్లి రాధ | 6-00 |
| సంఘర్షణ —తురగా జానకిరాణి | 6-00 |
| జీవనవీణ—కె. పద్మావతి | 6-00 |
| వేణుగానంలో మనోరవళి —ఎం. హేమలత | 7-00 |
| స్మృతిపథంలో —పాటిబండ్ల విజయలక్ష్మి | 5-00 |

పబ్లిషర్స్ :

## అరుణా పబ్లిషింగ్ హౌస్

ఏలూరు రోడ్డు, విజయవాడ-2. ఫోన్ : 61181

భోజనం చేస్తున్న అనిల్ రాజీ కళ్ళ ముందు చేయి ఆడిస్తూ. వేళ్ళు కదిపాడు.

రాజీ వులిక్కిపడి నట్టుగా ఈలోకంలోకి వచ్చింది!

"ఏమిటి ఆ దీర్ఘాలోచన? నాకు చెప్పు?" అన్నాడు.

"ఏమీ లేదండీ!"

"చెప్పకపోతే చూడు. నేను అన్నము తినను" అతను కంచం అవతలికి తీసేసాడు.

"చెబుతానండీ! అన్నం తినండి."

"ముందుచెప్పు."

"నా కళ్ళముందు ఒక దృశ్యం కదిలిందండీ!"

"ఏమిటిది?"

"నేను చచ్చిపోయినట్టు! నన్ను మీరు శవదహనం చేస్తున్నట్లు—"

"రాజీ!" అతను గభాల్న లేచాడు.

చటుక్కునవచ్చి రాజీని దగ్గరకిలాక్కుని గాఢంగా కౌగలించుకున్నాడు.

"అలాటి దరిద్రపు మాటలు చెప్పకు! నీకిదేం బుద్ధి. ఎవరయినా అలాటివి వూహిస్తారా!"

అతని బిగికౌగిలిలో బంధీ అయిన రాజేశ్వరి కళ్ళు మూసుకుంది. అతని చేతిస్పర్శ ఎంత సుఖంగా వుంది. ఈ సుఖం యిక తనకి వుండదు. రాజీ కనురెప్పలు బరువెక్కాయి. కళ్ళలో బలవంతంగా ఆపుకుందామని ప్రయత్నించినా సాధ్యంకాని నీళ్ళు తిరిగాయి. రెప్పలని దాటాలని ప్రయత్నిస్తున్నాయి!

"నువ్వు లేకపోతే నేను బ్రతకగలనా! అలాటి పాడు వూహలు మనసులోకి రానీయకు!"

"మనం బ్రతకలేనంత మాత్రాన, జరగాల్సింది జరగక మానదుకదా!"

"నువ్వు పనీపాటా లేకుండా, ఇంట్లో కూర్చోవటంతో, ఇలాంటి వెర్రిమొర్రి ఆలోచనలు వస్తున్నాయి! రేపేవెళ్ళి కాలేజీలో జాయినవు."

"ఆమాట మాత్రం అనకండి!"

"ఎందుకని?"

"నాకీ వుద్యోగంలో, వుత్సాహమే పోయింది! మీరు గట్టిగా చేయమంటే, నేనసలు రిజైన్ చేస్తాను!"

"రాజీ!"

రాజీ నవ్వింది!

తడికళ్ళలో వెలిగిన వెలుగుకిరణంలాంటి నవ్వు అది.

"సరే నీయిష్టం!"

తర్వాత అతను ఆ ప్రసక్తి ఎత్తలేదు.

ఇల్లు కట్టించుకుందామని అనుకున్నారు. అందమైన యిల్లుకోసం రాజీ, పదిమంది ఇంజనీర్లని సంప్రదించి ప్లాన్ గీయించింది.

ఆ ప్లాన్ శాంక్షన్ అయివచ్చింది.

"రాజీ! ఇక మనదే ఆలస్యం! త్వరగా మొదలు పెట్టేద్దాం. మూడు నెలల్లో మనకి యిల్లు తయారుచేసి ఇస్తానంటున్నారు ఇంజనీరుగారు" అన్నాడు అనిల్.

రాజీ వుత్సాహం చూపించలేదు.

"ఇప్పుడెందుకండీ మనకి ఆ బాదరబందీ! తర్వాత చూసుకుందాం" అంది.

ఊరునుంచి అతని చెల్లెళ్ళు వచ్చారు.

ఇల్లంతా పండగలా, సరదాగా, సందడిగా వుంది!

రాజీమాత్రం నవ్వుతూ త్రుళ్ళుతూ తిరుగుతూనేవుంది! కానీ చాలా నీరసంగా వుంది.

చెంపల దగ్గర తెల్లవెంట్రుకలు బాగా కన్పిస్తున్నాయి!


AS DURABLE AND TRADITIONAL AS

**"CHARMINAR"**

"Specify Charminar A. C. Products and Ensure Quality and Longevity".

* NEWKOR CORRUGATED SHEETS
* FLEX-O-BOARD FOR CEILING AND PARTITIONING
* PRESSURE PIPES FOR WATER SUPPLY AND DISTRIBUTION
* CABLE DUCTS
* GUTTERS AND ACCESSORIES
* ASBESTOS MILL BOARD

*Manufacturers & Exporters of :*

PLANT & MACHINERY FOR PRODUCING A. C. SHEETS AND PRESSURE PIPES

Manufactured to the relevant I. S. I. Specifications by:

**HYDERABAD ASBESTOS CEMENT PRODUCTS LIMITED**

REGD. OFFICE : SANATNAGAR, HYDERABAD-500018 (A.P.)

FACTORIES AT : HYDERABAD (A.P.) : : BALLABGARH, (HARYANA)

"వదినా! నీజుట్టు నెరుస్తోంది!" ఆడ బిడ్డలు తమాషా చేసారు.

"పోనీమ్మా! ఈ ప్రపంచంలో యేది శాశ్వతం?"

"వదినేమిటి? ఇలా మారిపోయింది." వాళ్ళు ఆశ్చర్యపోయారు.

నాలుగురోజులుండి వాళ్ళు వెళ్ళిపోయారు.

అనిల్ అన్నాడు.

"రాజీ! నేనే అనుకున్నాను. విమల కూడా అంది. నీలో ఏదో మార్పుకనిపిస్తోంది."

"ఏమిటండీ అది?"

"నేను సరిగా చెప్పలేక పోతున్నాను. నువ్వు ఇదివరకుకంటే హుషారుగావున్నావు. ఎక్కువగా నవ్వుతున్నావు."

"అదికూడా లోపమేనా? నేను చాలా సంతోషంగా వున్నాను! అందుకే హుషారుగా వున్నాను. నామనసంతా హాయిగా వుంది. అందుకే నవ్వుతున్నాను! అదికూడా తప్పేనా?"

రాజీ కోపంగా అక్కడనుంచి వెళ్ళిపోయింది!

అనిల్ తప్పుచేసిన వాడిలా తలదించుకున్నాడు.

రాత్రివేళకూడా రాజికి నిద్రపట్టదు.

గాఢంగా నిద్రపోతే మెలకువ వచ్చేసరికి అతని ప్రాణం వుండదేమోనని భయం.

అన్నయ్య పెట్టినగడువు అయిపోయింది.

ఏక్షణంలోనైనా అతను నిర్జీవంకావచ్చు!

ఈసత్యం అతనికి తెలియదు. తెలియదు నుకనే, ఈ ఆఖరి క్షణాలు, ఎలాంటిబాధ లేకుండా. నవ్వుతూ, నిర్మలంగా గడిపేస్తున్నాడు!

ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతిమనిషీ మృత్యువుకి లొంగక తప్పదు!

కానీ అది తెలియకుండా జరగాలి!

తెలిస్తే అంతకుమించిన నరకంలేదు!

ఈ విషయం అనిల్‌కి తెలియదుకాబట్టి అతను ఆ నరకం పడటంలేదు.

తెలిసిన తను పడుతోంది?

ఈ జీవితమే శాశ్వతం కానప్పుడు,మనుష్యులకి ఒకరిపట్ల ఒకరికి ఎందుకీ ఆత్మీయతాబంధాలు! అదిలేకపోతే జీవితంలో రుచి, పచి వుండదనా! రాను, రాను, రాజీకి ఆందోళన మరీ ఎక్కువ అవుతోంది! ఆమెనికి రాత్రివేళ, నిద్రపోయేటప్పుడు రగ్గుకప్పి లైటు తీస్తుంటే చేతులు వణుకుతాయి.

ఈరాత్రి ఆఖరిరాత్రి కాదుగదా!

ఇతను మళ్ళీ రేపు వుదయం లేస్తాడా?

రాజీకి స్నానం చేయాలన్నా భయమే! స్నానం ఎవరో తరుముకొస్తున్నంత వేగంగా ముగించుకుంటుంది! భ య ం! భ య ం! ఒకటే భయం!

ఏక్షణంలో మృత్యువు అతన్ని ఎత్తుకు పోతుందోనని!

మృత్యువుతో తను పోరాడలేదు!

కానీ, ఆఖరిక్షణాల్లో అతనికి దగ్గరగా వుండాలి. ఇది రాజేశ్వరి ఆశ!

రోజులు గడుస్తున్నాయి!

రాజేశ్వరి రంగు తగ్గింది.

కళ్ళక్రింద నిద్రలేమివల్ల నల్లటి గుంటలు ఏర్పడినాయి! చూపులు భీభత్సం చూసిన పసిపాప కళ్ళలా పెద్దవిగా వున్నాయి.

ఆరోజు ప్రభాకర్ భార్య వచ్చింది.

కూతురు పుట్టిన రోజుట!


దీపావళి శుభాకాంక్షలతో

DEALERS OF New Look®
THE NO COMPLAINT BRA.

మీకు నచ్చే, మీరు మెచ్చే ఫాషన్
దుస్తులు కావాలంటే పురుషులు,
స్త్రీలు కూడా కళా నికేతన్‌కే రండి

maidenform

KALA NIKETAN

54 A, ఉస్మాన్‌రోడ్డు, టి. నగర్-మద్రాసు-600 017

ఫోన్: 440156

రాజేశ్వరిని రమ్మనమని బలవంతం చేసింది.

"నువ్వీమధ్య ఎక్కడకీ వెళ్ళటం మానేసావు. ప్రభాకర్ ఇంటికివెళ్ళు" అని అనిల్ కూడా బలవంతం చేసాడు.

రాజీ వెళ్ళనంది.

"నువ్వు వెళ్ళాలి! అసలు ఈ మధ్య నువ్వు ఎందుకిలా మారిపోయావు. నువ్వు వెళ్ళకపోతే నన్ను చంపినంత వొట్టు!" అన్నాడు.

రాజేశ్వరి మాట్లాడకుండా లేచి వెళ్ళింది.

బట్టలు మార్చుకుని వచ్చింది.

"అట్లా మీ ఆయనతో ఒట్టు వేయించు కొంటేగానీ బయలుదేరలేదు నువ్వు."

ప్రభాకర్ భార్య తమాషా చేసింది.

రాజీ వాళ్ళింటికి వెళ్ళింది!

చాలామంది వచ్చారు.

పట్టు చీరలు! సెంట్ల వాసన! పాటల సందడి!

ఇవేవీ రాజీ మనసుకి పట్టలేదు. మనసంతా ఇంట్లోనే వుంది.

అనిల్ ఎలావున్నాడు. ఆఖరి క్షణాలు రాలేదు కదా!

రాజేశ్వరి కూర్చోలేక పోయింది!

ప్రభాకర్ భార్యకి చెప్పకుండానే వచ్చేసింది!

పరుగెత్తుకు వచ్చినట్టే వచ్చింది!

అనిల్ పడక్కుర్చీలో లేడు!

గదిలో మంచం మీద లేడు!

బాత్‌రూమ్‌లో లేడు!

"అనిల్! అనిల్!" పిచ్చిదానిలా అరుస్తూ ఇల్లంతా వెతక సాగింది.

"అనిల్!" ఏడుపు వచ్చేసింది. పరుగెత్తుతూ మేడమీద వరండాలోకి వచ్చింది!

అక్కడ అతను నిలబడి వున్నాడు!

పిట్టగోడ మీదకు ఆనుకుని, ఎదిరింటి పిల్లలు ఆడుతున్న క్రికెట్ ఆటని చూస్తున్నాడు.

"అనిల్!"

అతను తిరిగి చూసాడు.

రాజేశ్వరి అతన్ని హత్తుకు పోయింది!

"ఏమైంది!" అతను ఆదుర్దాగా అడిగాడు.

రాజేశ్వరి జవాబు చెప్పలేదు!

అతని చేతుల్లో మూర్ఛపోయింది!

ప్రభాకర్ వచ్చాడు!

రాజేశ్వరిని చూసాడు. ఇంజక్షన్ ఇచ్చాడు.

"రాజీకి ఏమైంది? ఈమధ్య అసలు తన ప్రవర్తన వింతగా వుంది." అన్నాడు అనిల్.

అతనికి యీ ఆందోళనతో చాలా నీరసం వచ్చేసింది. కణతలు బద్దలయే తలనొప్పి వచ్చింది! చెమటలు పోసాయి, ప్రభాకర్ అతన్ని పడుకోమని, కదలద్దని హెచ్చరించాడు!

రాజీకి మెలకువ వచ్చింది.

"నువ్వు నిద్రపోయి ఎన్నాళ్ళయింది!" అని అడిగాడు!

"గుర్తులేదు. కనీసం నెల అవుతుందేమో!"

"మైగాడ్!"

"నాకు నిద్రరాదు. నేనేం చెయ్యను."

"నాకెందుకు చెప్పలేదు. నేను ఏదయినా మందు ఇచ్చేవాడిని కదా!"

"మందుల మీద నాకు నమ్మకం పోయింది!"

"నాన్సెన్స్! ఈ మందులువాడు. అతన్ని ఎలాగూ రక్షించలేం. నువ్వు కూడా ఇలా అయిపోతే ఎలా?'' మందలించాడు.

"రోజూ రాత్రిపూట ఒకటి వేసుకుని పడుకో! నేను రేపు వూరు వెళ్తున్నాను! మళ్ళీ ఆదివారం వస్తాను. ఏదయినా అవసరం అయితే, మీ వదినకి కబురుచెయ్యి". అతను వారానికి సరిపడ స్లీపింగ్ పిల్స్ ఇచ్చాడు!

ప్రభాకర్ వెళ్ళిపోయాడు!

రాజీకి తెలివచ్చింది!

మంచం మీద అనిల్ నిద్రపోతున్నాడు!

అతని ముఖం అతి ప్రశాంతంగా వుంది!

రాజీ క్షణం సేపు,అతన్ని తదేకంగా చూసింది!

క్రిందకు జారిన రగ్గుతీసి కప్పింది! పెద్ద లైటుతీసి చిన్నలైటు వేసింది!

తన గదిలోకి వచ్చింది.

"భగవంతుడా! ఈ నరకం తను భరించలేదు! దానికి ఒక్కటే మార్గం వుంది! అతని చావు తను చూడకూడదు! అనిల్ పోయింతర్వాత తను బ్రతకడం అనేది ఒట్టి మాట! అతన్ని సాగనంపి, తను తర్వాత వెళ్ళాలని యిన్నాళ్ళూ ఎదురుచూసింది! అది సాధ్యం అయేట్టులేదు!తనలో మతిచాంచల్యం

*Give Your Home*
*A New Look*
*A New Feel*

WITH U-FOAM

The Original Polyurethane Foam

*Distributors for :* U Foam
Pillows, Mattresses, Cushions etc.

**VIKRAMS**
Marketing Enterprises
**Eluru Road**
( Near Ramamandiram )
**VIJAYAWADA.**

లక్షణాలు కన్పిస్తున్నాయి! అది నరాల వుద్రేకం, మానసికంగా, ఆందోళన వల్ల వచ్చిన వత్తిడి కారణం! తన పరిస్థితి యింకొంచెం విషమిస్తే, తను ఆశించినదేదీ అవదు!" తను హాస్పిటల్లో! అనిల్ ఇంట్లో! రాజీకి భయంవేసింది! ఈ ఆందోళన నుంచి విముక్తి చెందాలంటే. ఒక్కటే మార్గం! పుట్టిన ప్రతిమనిషీ ఎప్పుడో ఒకసారి చావక తప్పదు!

ఈ చావుని గురించి తెలియటంలో, తను ఇప్పటికి రోజుకి వేయిసార్లు, లక్షసార్లు చచ్చిపోయింది!

ఆ భావన ఎంత బలీయమైనదంటే, నిజమైన మృత్యువు వచ్చినా ఏమీ అనిపించదు!

రాజేశ్వరి మంచినీళ్లు తెచ్చుకుంది!

ప్రభాకర్ ఇచ్చిన మాత్రలు అన్నింటిని ఒక్కొక్కటీ తీసుకుని మింగేసింది!

ఇప్పుడు ఇక నిద్రరాక ఏమౌతుంది!

చాలాసేపు అలాగే కూర్చుంది!

రాజేశ్వరి కళ్ళమీదకి మత్తు తెరలు రాసాగినాయి!

కాని అనిల్ గదిలోకి వస్తుంటే, వళ్ళు ఎవరో తోసేసినట్లు తూలసాగింది,

మంచం దగ్గరికి వచ్చింది!

క్రింద నేలమీద కూర్చుంది!

అతని చేతిని అందుకుంది!

"అనిల్!" పిలిచింది.

అతను పలకలేదు.

"అనిల్!" చెయ్యిపట్టుకుని గట్టిగా కదిపింది!

అతని నిద్ర చెడలేదు! లేవలేదు!

రాజేశ్వరి కళ్ళమీదకి నిద్ర వచ్చేస్తోంది!

దాన్ని ఆపటం సాధ్యం కావటం లేదు!

"అనిల్!" మత్తుగానే పిలిచింది.

అతను పలికేడో లేదో తెలియలేదు!

"అనిల్!" కలవరింతగా అంది.

రాజేశ్వరి చేయి అతని చేతిని గట్టిగా పట్టుకొని ఒళ్ళోకి తీసుకుంది!

రాజేశ్వరి, తల మంచంమీద అనింది!

రాజేశ్వరికి, రెండు నెలల తర్వాత, మనసు - ఆందోళన లేకుండా, హాయిగా, ప్రశాంతంగా అనిపించింది!

కమ్మటి, గాఢమైన నిద్ర వచ్చేసింది!

ప్రభాకర్ వూరు వెళ్ళాల్సిన ప్రయాణం కేన్సిల్ అయింది! రాజేశ్వరికి ఫోన్ చేసాడు!

ఎవరూ తీయలేదు! ఆదుర్దాగా అనిపించిన అతనే బైలుదేరి వచ్చాడు.

అతను 'రాజీ, రాజీ' అని పిలుస్తూ లోపలకి వచ్చాడు,

ఆ ఇల్లంతా స్మశానంలా అతి నిశబ్దంగా వుంది.

"రాజీ" అతను అలవాటుగా అనిల్ గదికి వచ్చాడు.

అక్కడ అనిల్ మంచంమీద నిద్ర పోతున్నాడు!

అతని చెయి ఒకటి క్రిందకి వుంది: రాజీ చెయి దాన్ని పట్టుకొని వుంది! రాజీ మంచానికి తల ఆనించి నిద్రపోతోంది!

"అనిల్! రాజీ!" అతను పిల్చాడు.

ఇద్దరూ గాఢ నిద్రలో వున్నట్టుగా పలక లేదు!

ప్రభాకర్ దగ్గరకు వచ్చి చూసాడు. అతను నిశ్చేష్టుడయ్యాడు. నమ్మలేక పోయాడు!

మరుక్షణంలో ఆ యింట్లోంచి ఫోన్ డాక్టర్ల కోసం గాలిలో పరుగెత్తింది!

డాక్టర్లు వచ్చారు.

బంధువులు, తెలిసినవాళ్ళు, స్నేహితులు కిటకిటలాడారు.

డాక్టర్ల పరీక్ష వల్ల తేలిన విషయం, చాలా రోజుల నుంచి రోగగ్రస్తుడైన అనిల్ నిద్రలో సహజంగానే మరణించాడు!

కానీ రాజీ మాత్రం నిద్రమాత్రలు మింగి చనిపోయింది!

అనిల్ చనిపోవటం భరించలేని రాజీ వెంటనే నిద్రమాత్రలు మింగి వుంటుందని అనుకున్నారు అంతా!




*For your enquiry of Gramophone Records Ring 77402*

**BHARAT RADIO CORPORATION**

**Variety Centre of Electronic Goods**

**Prakasam Road—VIJAYAWADA-520 002.**

*Dealers of :*

- STEREO PLAYERS & GRAMOPHONE RECORDS
- CALCULATORS
- AMPLIFIERS AND MICROPHONES
- RADIOGRAMS AND RADIOS
- TAPERECORDERS AND TAPE RECORDER-CUM-RADIOS
- BATERY CHARGERS AND STABILISERS

**Visit once for your selection of Gramophone Records ( and BHARAT RADIOS ) from a wide variety.**